

# కాటుక వెన్నెల

— ఎమ్. ఆర్. ప్రసాద్

అది ఒక పెద్ద బవనం

ప్రజల సొమ్ముతో ప్రజలచే ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మింపబడిన ఆ బవనం మొహాన గవర్నమెంటు జనరల్ హాస్పటల్ అని తాటి కాయలంత అక్షరాలతో ఆంగ్లంలో ఒక బోర్డు వ్రేలాడుతోంది

చుట్టూ ఎత్తైన ప్రహరిగోడ గోడ మీద ఇనప తీగల ముళ్ళు బవనంపై ముల్లు తిరగని గడియారం లోపలికి వెళ్లటానికి రెండు గేట్లు ఆఫీసుకి వెళ్ళే గేటు దగ్గర ఆఫీసర్లని మటుకు రానివ్వటానికి ఒక గూర్ఖా రెండో గేటు క్యాజువాలిటీకి అవతలగా వుంది అక్కడ ఖాకీ దుస్తులు లేకపోయినా కండలు తిరిగిన మనిషొకడు నిలబడి వుంటాడు అతని ఎడమ చేతిలో పొడవాటి కర్ర కుడి చెయ్యి మటుకు ముందుకు చాచి వుంటుంది దానికున్న అరగిపోని అరచెయ్యి అర్ధ రూపాయకు తక్కువ ముట్టుకోదు అర్ధ రూపాయ అందకపోతే గేటు అవతలి శాల్తీ అవతలే వుంటుంది దక్షిణ లేని ప్రవేశం శిక్షణార్హమవుతుంది బక్షణ శిక్షణ అలవర్చుకున్న ఆ అరచేతి నుండి క్షమను జాలువార్చుకోవాలంటే ప్రొనర్సుకి రెండు స్టాఫ్ నర్సుకి రెండు — కేవలం నాలుగు రూపాయలు మాత్రమే సమర్పించుకొని పాసు నందుకోవాలి

ఇక ఆ బవనం — మూడు అంతస్థులది

అందులోని మనుష్యులు కూడ మూడు తెగలే వారిలో రెండు తెగలు — సొమ్ము చేసుకొనే వారు — సొమ్ములమ్ముకొనే వారు

అందంగా కుత్తుకలు ఆపరేట్ చేసేవారు — అమాయకంగా అందించే వారు అదికారం హుందా చూపె వారు — అణకువతో అణిగి చచ్చేవారు చీదరించుకుని చిర్రుబుర్రులాడేవారు— చీదరింపులకి చితికిపోయేవారు వాళ్ళు డాక్టర్లు నర్సులు వార్డుబోయిలు— పేషెంట్లు వాళ్ల తల్లి తండ్రులు బొమ్మలు బార్యలు బొమ్మరుదులు

మూడో తెగ — సందాన కర్తలు!

నీతిక అవినీతికి లాబానికి నష్టానికి కుచ్చుటోపి తొడిగి రాజకీయ విన్యాసాలతో రమ్యంగా రంగులు మార్చి —

డాక్టర్లకి పేషెంట్ల డబ్బు పేషెంట్లకి గవర్నమెంటు మందు గవర్నమెంటుకి పంగనామాలుంచె పెద్దలు వీళ్లని టౌట్లు అంటారు వీళ్ల జేబులు ష్టవుట్‌గా వుంటాయి వీళ్ళు అటు డాక్టర్ల ఇటు రోగుల నమస్కారాలందుకోగలరు వీళ్లకి చాల పరపతి వుంది డాక్టర్ల నుండి స్టోరులోకి దిగుమతి అయ్యే మందులని మెయిన్ గేట్ గుండానే ఎదురుగా వున్న మందుల కొట్లలోకి చేర వేయించగలరు నర్సులకి సెలవు లిప్పించి విహారాలకి తీసుకెళ్ల గలరు ప్రొబేషన్లు పొడిగించగలరు — ప్రొమోషన్లు యిప్పించగలరు కాకపోతే వీళ్లని గుర్తు పట్టడం కష్టం వీళ్ల ఒంటికి ఖద్దరుండదు నెత్తిన గాందీ టోపి వుండదు వీరితో పరిచయం కావాలంటె మీకు రోగ మొచ్చి ఆస్పత్రిలో చేరి అక్కడ మిమ్మల్ని అడిగే దిక్కులేక కుక్క చావు చస్తారని తెలీగానే డబ్బు అనే భ్రాంతి మీద అలంకారాన్ని మీరు వొంటికి పట్టిన జిడ్డులా వదుల్చుకుందుకు సిద్ధమై చీప్‌తో మాట్లాడే దమ్ములేనప్పుడు సిరికింజెప్పదు విష్ణుమూర్తిలా మీ ముందు చిరునవ్వుతో ప్రత్యక్షమవుతారు

టానిక్ బదులు డెట్టాల్ త్రాగించారని కన్ను బదలు కాలు ఆపరేట్ చేశారన్న కాని వాళ్ల కారు కూతలు నమ్మరాదు ఆస్పత్రిలో పినాయిల్ తప్ప డెట్టాల్ సాదారణంగా దొరకదు ఇక ఒక కన్ను బదులు మరో కన్ను పీకేశారంతే ఒక కాలు బదులు మరో కాలు అంప్యూట్ చేశారు ఈ కాని వాళ్లే టెలిఫోను ఎక్సేంజ్‌కి ప్రక్కగా గోడ మీద బూతుల బోర్డొకటి వ్రేలాడ దీసినట్లున్నారు అందులో వైద్యాన్ని న్యాయంగాను చట్టబద్ధంగాను సమాజానికి మేలు కలిగేలా ఉపయోగించాలంటూ ఆచరణ సాద్యం కాని అవాకులు చెవాకులూ వ్రాసి వున్నాయి తెలిసిన వాళ్ళు దాన్ని హిపోక్రసీ అంటె తెలియని వాళ్ళు హిపోక్రైటిస్ ఓత్ అంటారు

ఈ ఆస్పత్రిలో అనేక శాఖలున్నాయి ప్యాతాలజీ పార్మకాలజీ గైనకాలజీ మొదలైన పార్యబాగాలని చదివి ఆ తెలిసీ తెలియని విద్యతో పరిశోదనలు చెయ్యటానికి వార్డుల్లో చచ్చేన్ని శాల్తీలున్నాయి

ఇదుగో — ఇక్కడ కాన్పులు చెయ్యబడును

ఇక్కడ ఎముకలు అందంగా అతకబడును

ఇక్కడ శవాలు చక్కగా పేర్చబడును

ఇదిగో – ఇది ఐ ఎన్ టి

అది లేడీ ఎ ఆర్ ఎమ్ ఓ గారి క్వార్టర్సు అటు ప్రక్కది ఆర్ ఎమ్ ఓ గారి క్వార్టర్సు

నిజానికి సమయం ఎనిమిది గంటలైనా ఆస్పత్రి టవర్ క్లాక్ ఆరు గంటలు చూపుతున్న సమయంలో – ఆనవాయితీ ప్రకారం –

మిసిమి బంగారు ప్రాగ్దిశ ముసుగు లందు

ఉదయలక్ష్మి మేల్కొంచె నునునగవుల

అళివరా కోకిలంబ లతాంతచయమ

ఇక్షువా జవరాల యోద్రాక్షలతిక

జలజమా సత్కవికుమార మలయ పవన

స్వాగతంబిచ్చి మేల్కొల్పు పల్కుడంక

ఉదయల లక్ష్మికి

హృదయలక్ష్మి లేడీస్ హవుస్ సర్జన్ క్వార్టర్సు నుండి ఇవతలికింకా ఊడిపడలేదు బయట ఆమె కోసం వడిగాపులు కాస్తున్న క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ రాదాకృష్ణ విసుక్కున్నాడు!

లేడీస్ హౌస్ సర్జన్ క్వార్టర్సుని రెండు చేతులతో కౌగలించు కుంటున్నట్లు రెండుగా చీలిన నల్లటి తారు రోడ్డు స్టెతస్కోపు రబ్బరు గొట్టాల్లా వుంది ఎక్కడి నుంచో ఫినాయిల్ వాసనని మోసుకొని వీస్తున్న గాలికి రెపరెప లాడుతున్న ఎండు మర్రి ఆకుల చప్పుళ్ళు రోగి తాలూకు గుండె చప్పుళ్ళలా వున్నాయి రాత్రి కురిసిన వాన తాలుకు చల్లతనం మలేరియా జ్వరం లా వణికిస్తోంది మూసిపారేసిన ఆవుల గేటు అవతలి ప్రక్క ఫైరోడ్లోంచి కారు హారన్లు రిక్షామోతలు లీలగా వినబడుతున్నాయి ఇవతల ఊడలు లేని మర్రి క్రింద చింకి గుడ్డలతో పీక్కు పోయిన మొహంతో ఓ దరిద్ర దేవత కూర్చుని వుంది ఆమె చేతిలోని చీకి పారేసిన టెంక లాంటి పసికందు నోట్లోంచి శృతి విహీనమైన ఏడ్పు వినవస్తోంది

క్యాజువాలిటి మెడికల్ ఆఫీసర్ రాదాకృష్ణకు దరిద్రులంటే దరిద్ర మంత మంట అదికారులంటే అసహ్యం మెడికల్ రెప్రెజెంటెటివులన్నా లేడీ హౌస్ సర్జన్లు అన్నా ఇష్టం అందులోను అందంగావున్న లేడీ హౌస్ సర్జన్లంటే మరీను అందుకే ప్రస్తుతం

## "కాటుక వెన్నెల"

అతనిక్కడ నిల్చొని వుండి ఆ తెల్లటి సూటి ముక్కు అమ్మాయి ఎప్పుడు ఆకుపచ్చ టెర్లిన్ చీర అదేరంగు స్లీవ్‌లెస్ జాకెట్ వేసుకొని వీపు దాకా విరగ బోసుకున్న జుత్తు బయటికి కనబడేలా ఓవరాల్‌ని ఎడమ ముంజేతి మీద వేసుకొని కుడిచేతి మునివ్రేళ్లతో అతి సుకుమారంగా స్టెత్‌ని అందుకుని హైహీల్సు టకటక లాడిస్తూ వయ్యారంగా నడచి పోయే ఆ అతివ తనని చూసి సర్జికల్ చాకు మెరపులా ఫ్రిజ్‌లోని బీరుబాటిలంత చల్లగా పేషెంట్ డబ్బంత తియ్యగా నవ్వింది మొన్న మొహమాటానికి పోకుండా క్యాంటిన్‌కి **వస్తారా అన్నాడు** ఓకే అంది ఆ ఓకే సినిమాల దాకా వెళ్లింది షికార్లు కొట్టింది

కాని అదే ఓ కే తనని యిక్కడ వెయిట్ చేయిస్తోంది

అమ్మాయిల కోసమైనా అందున అందంగా వున్న లేడీ హౌస్ సర్జన్ల కోసమైనా వెయిట్ చేయటమంటే రాదాకృష్ణ విసుక్కుంటాడు అసిస్టెంట్ భారతిదేవి కోసం ఎమ్ డి చేస్తున్న కమలకోసం నాలుగో సంవత్సరం చదువుతున్న నాగరత్నం కోసం ఆఖరికి నల్లటి నర్సు నర్సమ్మ కోసం వెయిట్ చేసినప్పుడు యిలాగే విసుక్కున్నాడు తనని అరగంట వెయిట్ చేయించి ఆరడి పెట్టే ఈ అతివలు తరువాత తనకోసం ఎలా వెయిట్ చేస్తారో గుర్తుకు వచ్చి రాదాకృష్ణ నవ్వుకున్నాడు మూడేళ్ళు వెయిట్ చేసి ఇంకా వెయిట్ చెయ్య గలననుకునే భారతీ దేవికి బదిలీ అయింది ఎమ్ డి కమల ఎమ్ ఎస్ విశ్వనాదాన్ని పెళ్ళాడింది నాగరత్నం ఆత్మహత్య చేసుకుంది నర్సు నర్సమ్మ అబార్షన్ చేయించుకొంది

తననిన్ని అవస్తలు పెడుతున్న ఈ ఆకుపచ్చ చీర సూటి ముక్కు అమ్మాయి కూడ ఇలాగే తన కోసం యిలాంటి బాద పడక తప్పదు తను రోగులను చదరించుకుంటూ వార్డులోకి నడిచే చీప్‌లా దిమాగా నడచి పోక తప్పదు ఇందులో తన తప్పేముంది? ఆ అమ్మాయికి తెలీదా తనకి లక్షన్నర ఆస్తి మోసుకొచ్చిన పెళ్లాముందని మూడేళ్ళ సుపుత్ర రత్నమున్నాడని చాన్సు దొరికితే స్టేట్సుకి వెళ్ళి పోగలడని?

సిగరెట్ ముట్టించాడు రాదాకృష్ణ

స్టెరిలైజేషన్ విభాగం నుండి వస్తున్న ట్రాన్సిస్టర్ మోత ఆగిపోయింది ఎవరో గాన కళాదురీనుడు సిగ్గెందుకే అన్న సినిమా పాట అందుకున్నాడు

సార్ మీరిక్కడ వున్నారా!

తలెత్తి ఎదురుగా వున్న హవుస్ సర్జన్ కమలాకరాన్ని విసుగ్గా చూశాడు రాదాకృష్ణ

ఇంకెక్కడ తగలడమంటావు హాస్పిటల్‌లో యింతకంటే చక్కటి ప్రదేశం లేదు

అదికాదు సార్ అర్జెంటు కేస్ ఒకటి వచ్చింది గంట సేపటి నుండి మీ కోసం వెతుకుతున్నాం

రామమోహనరావు ఎక్కడ చచ్చాడు?

రావుగారు వున్నారండి ఆయనే మీరిక్కడ వుండవచ్చునని చెప్పారు హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఐ కూడా వచ్చారు

ఏం? – హత్యా? ఆత్మహత్యా?

హత్య కాదండి ఆత్మహత్య అవునో కాదో తెలీదు పేషెంట్ స్పృహలో లేదు రావుగారు సెలైన్ ఎక్కించటానికి వెయిన్ కట్ చేయాలంటున్నారు


పోలీసులని పిలిచిందెవరు?– రామమోహన రావేనా?

ఎవరూ కబురు పెట్ట లేదండి వాళ్లే వచ్చారు!

అవునవును వాళ్ల కెవరూ కబురు పెట్ట నక్కర్లేదు ఇట్టే వాసన పసి కట్టెయ్య గలరు డబ్బులు చేసుకోటానికి మంచి అవకాశం!

మీరు తొందరగా రావాలి సార్ కెరసిన్ నించి పేషెంట్ వళ్లంతా కాలిపోయి వుంది

చావలేక పోయింది! మరింత కిరసన్ పోసుకోవటం మర్చిపోయి వుంటుంది ఆ రామమోహన రావు కాస్త స్పిరిట్ పోసి అగ్గిపుల్ల గిసెయ్య కూడదూ? విసుక్కున్నాడు రాదాకృష్ణ రామమోహన రావు కెప్పుడు పాడు బుద్ధులే! తన ఆనందాన్ని చక్కని చిక్కని మూడ్సుని పాడు చెయ్యటం చాల యిష్టం! తనా అమ్మాయిల **నాకట్టుకో** లేదు– సరికదా అసూయతో మాడి



చస్తుంటాడు

వస్తారా? కమలాకరం అడిగాడు

తప్పుతుందా– నడుమరి – ఆకుపచ్చ చీరలో ఆదేరంగు జాకెట్‌లోని తెల్లటి సూటి ముక్కు అమ్మాయిని మనసులో తలచుకుంటూ ముందుకు అడుగులు వేశాడు ఆమెకి అపాలజీ చెప్ప వెళ్లాలనిఎంచలేదు అతనికి అపాలజీలు అలవాటు లేదు రాధాకృష్ణకు

రోడ్డు మీద పేరు తెలియని పూల తాలూకు ఎర్రని రేకులు బురదలో దొర్లు తున్నాయి స్టెరిలైజేషన్ విభాగం నుండి గానకళానిధి కంఠం మరింత బిగ్గరగా వినబడుతోంది గైనిక్ వార్డు లోంచి నల్లటి కుక్క ఒకటి బ్రెడ్ ముక్కని నోటకరచుకొని వేగంగా పరుగిడి ఎక్సరేశాఖ వేపు మాయమైంది క్రొత్తగా కడుతున్న కట్టడాల తాలుకు దుమ్ము వరండాలో మేఘమాలలని సృష్టిస్తుంటే వేగంగా నడచి క్యాజువాలిటి చేరుకున్నాడు రాధాకృష్ణ

క్యాజువాలిటీ కంపు కొడుతోంది!

రోగులు రొచ్చు గుంటల్లోని రొయ్యల్లా వున్నారు

వారి మొహాల్లో భయం– వారి మొహాల్లో దిగులు!

వాళ్లు దిష్టి బొమ్మల్లా వున్నారు

దిష్టి బొమ్మలకే దిష్టి కొట్టేలా వున్నారు

అయ్యో– నా– కొడకా అంటూ గుండెలు బాదు కొంటోంది ఓ ముసల్ది

అతనే ఆ అమ్మాయి భర్త! అన్నాడు కమలాకరం

ఏ అమ్మాయి?

ఇందాక చెప్పలేదూ ఒళ్లు కాలిపోయిందని

అటుగా చూశాడు రాధాకృష్ణ క్యాజువాలిటీ వరండాలో వేసిన ఖాళీలేని బెంచిల దగ్గర ఓ ముప్ఫై అయిదేళ్ల యువకుడు నుంచొని వున్నాడు అతని కళ్లలో బాధ మొహంలో నిస్సహాయత జుత్తు రేగిపోయి వుంది దుస్తులు నలిగి పోయి వున్నాయి అతనికి యిరువైపులా యిద్దరు కుర్రాళ్లు నిల్చొని వున్నారు ఒక అబ్బాయికి ఏడేళ్లు వుండవచ్చు మరొకడికి అయిదేళ్లు వుంటాయేమో పెద్దబ్బాయి కళ్లల్లో నీరు కారుతోంది చిన్నబ్బాయి అర్థంకాని బిత్తర చూపులు చూస్తున్నాడు

లోపలికి నడిచాడు రాధాకృష్ణ

మంచాలకి యివతలిగా రిజిష్టర్ పెట్టిన బల్లకి ఎడంగా వాలు మధ్యలో రెండు బల్లలు బల్లల చుట్టు కుర్చీలు కుర్చీల్లో రామమోహనరావు హెడ్ కానిస్టేబిల్ ఎస్ ఐ వాళ్ల మొహాల్లో విసుగు నోళ్లలో సిగరెట్లు!

గుడ్మార్నింగ్

కాదు వెరీ బ్యాడ్ మార్నింగ్!

ఎందుకూ?

ఇలాంటి కేస్ పట్టుకొచ్చినందుకు!

కాదు కేసే మమ్మల్ని పట్టుకొచ్చింది

ఎస్ ఐ నవ్వు!

హెడ్ నవ్వు!

# చేయూత

కులమతబేధాలను
కూకటి వేళ్ళతో
పెకలించి వేయ్యి
మానవత్వపు
విత్తునాటి
మంచితనపు
నీరుపోసి
ఆశయాల
పందిరి వేసి
చెలిమితో
చేయూతనియ్యి

–మంతెన విజయలక్ష్మి

## "కాటుక వెన్నెల"

తాలింపు లాంటి అందాల నర్సు– అందమైన నవ్వు!

రామమోహనరావు వేపు తిరిగాడు

ఎలా వుంది?

లాభం లేదు మొహం తప్ప ఒళ్లంతా కాలి పోయింది బ్రతికితే ఒక పూట!

సూయిసైడేమోనని అనుమానం! హెడ్ కానిస్టేబిల్ అన్నాడు

స్పృహ వచ్చాక వాగ్మూలం తీసుకోటానికి ప్రయత్నిద్దాం అంతవరకు ఆవిడ భర్తను ఆ చాయలకి రానివ్వకండి అసలా రోగ్‌ని అరెస్టు చేస్తే సరి! ఎస్ ఐ అన్నాడు గంభీరంగా

రాధాకృష్ణ ఆక్సిడెంట్ రిజిష్టర్ ఒకసారి చూసి స్వింగ్ డోర్ తెరచుకొని ప్రక్క గదిలో అడుగు పెట్టాడు గాలి వెలుతురు దారాళంగా రావటానికి వీలున్న గది అది గది గోడలకు పసుపు పచ్చని రంగు మధ్యలో మంచం మంచం మీద–

కాలిపోయిన బొగ్గుల రాశిలా
ఫ్రై చేసిన చికన్‌లా
చివికి పోయి చితికి పోయి
నజ్జుగా గుజ్జుగా
కండలు వ్రేలాడుతు ఎముకలు ఎగదన్నుతు
ఒక ఆకారం
మనిషి కాదది కాబోయే శవం
కాల్చటానికి కర్రలక్కర్లేని కాష్టం
జనరల్ కండిషన్? – హోపలెస్
బి పి రికార్డు? – నో గుడ్!
పల్స్ రేట్? – ఫ్!

దగ్గిరకు నడిచాడు రాధాకృష్ణ ఒంటిమీది తెల్లటి గుడ్డ తొలగించాడు దారుణం! రెండు తొడలు కాలిపోయి వున్నాయి కుడికాలికి వున్న పాదం ఉఫ్ మంటే ఊడిపడుతుంది గుండె దగ్గిర బొబ్బలు వెళ్ళు కొచ్చాయి కుడిచేతి రెండు వ్రేళ్లు మసియై దారిలోనే పడిపోయి నట్లున్నాయి కాలకుండా మిగిలి వున్న భాగం ఆమె మనిషని నిరూపించటానికి పలానా మనిషే కాలింది అనటానికి వీలుగా వున్న మొహం అది కూడ పొగ చూరిన చూరులా వుంది కనుబొమలు మాడిపోయి వున్నాయి నెత్తిన జుత్తు కాలి వుంది కుడి బుగ్గ మీద ఎర్రని చార వుంది నుదట సిందూరం మాత్రం యింకా ఎర్రగానే కనబడుతోంది

ఆమె మొహం చూస్తుంటే రాధాకృష్ణకు ఏదో విచిత్రమైన అనుభూతి కలుగుతోంది అర్థంకాని భావ మాత్రపు జాలి ఏదో పెమిలియారిటి!!!

ఎడమకాలి పాదం దగ్గిర వెయిన్ కట్ చేసి సెలైన్ డ్రిప్ ఏర్పాటు చేశాడు మళ్లీ బి ఎ పల్స్‌రేట్ తీసుకున్నాడు ఒక సి ఎ లిటాకార్ఫిల్ కార్టిజోన్ ఇంజెక్షు చేశాడు డి ఎ పి కి కబురు పెట్ట మన్నాడు

ఈలోగా నర్సు భాగ్యమ్మ నైటింగేల్ లాంటి తన కంఠం విప్పి సోలోలా విషాదగీతిక ఆలపిస్తోంది

ఆ కాలిపోయిన ముద్ద ఆవిడకి తెలుసట బయట దివాందంలా నుంచున్న ఆమె భర్త తెలుసట! ఆవిడంటే అతనికి పంచ ప్రాణాలుట! పువ్వుల్లో పెట్టి పూజించే వాడుట పాతిక ఎకరాల మాగాణిని కాలదన్ని ఆమెను స్వీకరించాడుట నెలకో చీర కొని పెట్టేవాడట వారానికో సినిమాకి తీసుక వెళ్లేవాడట ఆమెకి సైతం అతనంటే భాగ్యమ్మకి పాలకోవాపై వున్నంత ఇష్టంట!

ఆమె అతని కొసమే అవతరించిన రంభ

అతను ఆమెకై– కేవలం ఆమెకై జన్మించిన నలకూబరుడు

ఇక వాళ్ల ప్రేమ అసిస్టెంటుకు ఆండాళ్ళుకు వున్న లాంటిది కాదు ఆ ఎర్రగా బుర్రగా వుండి జపాన్ డాల్‌లా తలూపుతు నడిచే నర్సు– దాని సిగ తరగ– దానికి ఫైనల్ యియర్ కుర్రోడికి వున్న దానిలా క్షణికం కాదు పాకిదాన్ని ఒగ్గేసి– కూలి దాన్నట్టుక పోయిన వొర్డు బొయి ప్రేమలా కంపు కొట్టదు అది అచంచల మైంది!

స్థిరమైంది! –దృఢ మైంది అది లైలా మజ్నూల ప్రేమని రోమియో జూలియట్ల అనురాగాన్ని దేవదాసు పార్వతుల ప్రణయాన్ని పుణికిపుచ్చుకొని నవయవ్వనంగా నిత్య కళ్యాణంగా నవనవో-న్మేషరాగాలను పదును పరుస్తూ శృతి పెట్టిన వీణలా నవరసాల నీనే రాగమంజరి!

మరి వాళ్ల పిల్లలో–బంగారపు తున కలు! వాషింగ్ సోడా పెట్టి కడిగిన ముత్యాలు మరి అల్లాంటి అయ్యగారి కథ అమ్మగారికథ– వాళ్లిద్దరి కలియక కథ ఇల్లా తెలుగు సినిమా ట్రాజడీలా ముగిసిందంటే ఇది ప్రారబ్ధమనాలా ఖర్మ అనాలా? –దేముడో కడున్నాడా అని సంశయం రాదూ?

అసలేం జరిగిందో తెలుసా? ప్రొద్దున ఆరింటికే పనుందని ఆ అయ్య ఎటో ఎల్లిండు చిన్న బుడతడు పెద్ద బుడతడు పాలకోసం, పాల దాని ఇంటికెల్లిండ్రు అమ్మగారు రాత్రి కట్టుకొని

పడుకున్న టర్కిన్ చీరలోనే వొత్తుల స్టవ్ మీద నళ్ళిడదామని ఎల్లింది అంతే!– ఆ తరువాత ఇరవై నిముషాల్లో తిరిగొచ్చిన బుడతలిద్దరు బేరుమన్నారు పక్కింటోళ్ళు వచ్చారు అంబులెన్స్‌కి కబురెట్టారు అతగాడిని పిలి పిచ్చారు

ఏటి?– ఆత్మహత్యా? అలకా నాయనా? నీ చవక బారు నాసిరకం బుద్ధి పోనిచ్చు కున్నావు కాదు ఆయమ్మ ఏటికాత్మహత్య చేసుకుంటది! అడ్డమైన గడ్డి మేసే నువ్వు చేసుకోవాల ఇంటి కాడికి పైసా పంపక నీరాముంతలు తాగే నిన్ను చూసి అదరుట్టానికి మురిసిపోయి నీ యబ్బ చేసుకోవాల! కట్టుకున్న దాన్నొగ్గేసి సానిదానితో తిరిగే నీ ఎదవ మొహం చూసి నీ పెళ్ళాం చేసుకోవాల– పెళ్ళి కాకుండా కడుపు ముందేసుకున్న నీ అప్ప చేసుకోవాల లంచాలు పట్టి దొరికి పోయిన మి డాక్టు చేసుకోవాల? అంతేకాని ఆ యమ్మ ఏటికి ఆత్మహత్య చేసుకుంటుందిరా అలకా నాయలా

సార్ ఈవిడకి స్పృహ వస్తున్నట్టుంది! కమలాకరం కేక కిటికీ లోంచి రోడ్లో గిలకలు మ్రోగిస్తూ బిక్ష అనే దోపిడి చేస్తున్న కుష్టు రోగులని చూస్తున్న రాదాకృష్ణ వెనుదిరిగాడు ఆమె మొహంలోకి తొంగి చూశాడు

ఆమె రెండు కళ్ళు తెరుచుకున్నాయి?

చీకట్లో జ్యోతుల్లా మెరిశాయి!

మొదట్లో అస్పష్టంగా తరువాత స్పష్టంగా వినిపించాయి మాటలు

కృష్ణా కృష్ణా అని!

బగవంతుని సాన్నిద్యానికి చేరుకోబోతున్నా బగవంతుడి నుద్దేశించిన పిలుపు కాదది అందులో బక్తి లేదు ఆరాటం లేదు! కృష్ణుడికై పరితపిస్తున్న రాదిక తపనలా వుందా పిలుపు సాంద్రమైన వెన్నెట్లో చల్లని గాలిలో ప్రియుడికై వేగి పోతున్న మనసుతో ప్రేమతో కాలిపోతున్న కంఠం అది! ప్రియుడి నొదిలి దూరసీమల కేగిపోతున్న ప్రేయసి పలవరింత అది!

ఆమె కళ్ళు త్రదేకంగా రాదాకృష్ణ వేపు చూస్తున్నాయి

ఒక్కసారిగా– జీవితంలో మొదటి సారిగా షాక్ తిన్నాడు రాదాకృష్ణ అవే కళ్ళు– అదే కంఠం!

ఇది కలా? లేక బ్రమా?

అతని చూపులు ఆమె పెదవి క్రిందికి వెళ్ళి నిలిచాయి

కాలిపోయి మాడి పోయి వున్నట్టున్న నల్లని మచ్చ వెక్కిరించింది!

సందేహం లేదు

సుజాతే!

కాలిపోయినట్టున్న సుజాత కళ్ళు తనని చూడ గలుగు తున్నాయా? కాదు! మొదట పలవరించాకే తనని చూసినట్టుంది కదూ? మరేమిటి దీని కర్ధం?

తనను తలచు కొంటోందా?

రాదాకృష్ణ కెందుకో ఈల వెయ్యాలని పించింది!

అలా క్యాంటిన్‌కి వెళ్ళొస్తాను ఈమె స్టేట్‌మెంట్ యివ్వగలిగితే వ్రాసుకోమను

–బయటికి నడిచాడు సిగరెట్ ముట్టించి కారిడర్లగుండా నడుస్తూ క్యాంటిన్ చేరుకున్నాడు కాఫీ కప్పుతో మూలగా వున్న టేబిల్ దగ్గర పత్రికల బడి కటికిలోంచి చూస్తూ కూర్చున్నాడు

గాలానికి చేపపిల్ల తగులు కొన్నపుడు బెస్తవాడు పడే ఆనందాన్ని అనుబవిస్తున్నాడు రాదాకృష్ణ! అనిర్వచ నీయమైన సంతృప్తి అతన్ని తడిమి వేస్తోంది గుండెల నిండుగా సిగరెట్ పొగ సంతోషం కలగాపులగంగా అలముకున్నాయి అప్పుడే గోల్ చేసిన పుట్‌బాల్ ఆటగాడిలా సిక్సర్ కొట్టిన క్రికెట్ ప్లేయర్‌లా అనుబూతి కలుగుతోంది తన చాక చక్యంపై బహు నమ్మకం ఏర్పడుతోంది అందమైన అహం చక్కిలిగింతలు పెట్టినట్టు కలకల లాడుతోంది తృళ్ళిపడుతోంది పడగవిప్పి ఆడుతోంది

సుజాత! పూర్ క్రచర్!

బొగ్గులా మాడి పోయింది బూడిద అయింది గట్టిగా ఊదితే గాలికాబూడిద అట్మాస్ఫియర్‌లో కలిసి పోతుంది!

నో– తనకే బాద లేదు! బాద దేనికి? తను సినిక్ కాడు అయిన దానికి కాని దానికి అంతని యింత వేసుకొని తెలుగు సినిమా హీరోలా బావురు మనలేడు అయినా తనకే జాలి లేదూ? షూర్– వుంది! లేకపోతే సుజాతని పూర్ క్రచర్ అని అనగలడా?

పిచ్చి సుజాత!


డర్టీ డెవిల్ అని తనని అన్నా ఇన్నేళ్ళకి తనని మర్చిపో లేక చస్తున్నపుడు సైతం తన పేరే తలచుకుంటున్న వెరీ పూర్ క్రిచర్! నిజమే – తన నెవరూ మర్చి పోలేరు ఎంమిరంగు లేక పోయినా ఆరడుగుల ఎర్సనాలిటీ లేక పోయినా తను అందగాడే! ముప్పై అయిదేళ్ళు దాటుతున్నా పాతికేళ్ళ వాడిలా వుంటాడు తనకే తెలియని ఆకర్షణేదో వుంది తనలో! అయస్కాంతపు ఆకర్షణకి లోనయిన యినపముక్కలా తన మెడ చుట్టూ చేతులు వేసి కళ్ళు మూసుకోకుండానే ముద్దెట్టుకో గలరు అమ్మాయిలు!

నిజమే! తననే అమ్మాయి మర్చిపోలేదు తను ట్యూప్ చేసినా దులపరించుకొని అవతలికి వెళ్ళినా తనని మర్చిపోలేరు తనతో ఒకప్పుడు సంబంధం పెట్టుకొని ఎమ్ ఎస్ విశ్వనాదం గాడిని పెళ్ళాడిన ఎమ్ డి కమల తనని మర్చి పోయిందా? తనతో లాడ్జిల ఇంకా తిరుగుతూనే వుంది బదిలీ అయిన బారతదేవి ఎది పేజల ఉత్తరాలు వ్రాస్తూనే వుంది నర్సు నర్సమ్మ కనబడ్డప్పుడల్లా చిరునవ్వు చిందిస్తూనే వుంది వాళ్ళందరూ తన అహానికి సాన పట్టారు నీకు మేము పర్మనెంటుగా అక్కర్లేక పోయినా టెంపరరిగా నువ్వెప్పుడు కావాలంటే అప్పుడు మేము రెడీ అంటూ చేతులు సా చి గ్రీకు శిల్పాల్లా నిలబడ్డారు

కాని

సుజాతకి మటుకు తనింకా గుర్తుంటాడని ఆమె తనని అలా తలచుకొని తపించి పోతుందని ఎటుకు అనుకోలేదు

అప్పుడెప్పుడో సుజాత వ్రాసింది నువ్వు పట్టు ... గవి! ఆడపిల్లలు నీకు ఆటవస్తువులు నీ సంగతి తెలీక జీవితంలో తప్పటడుగు వేశాను తలచుకొంటే నువ్వు వ్రాసిన ఉత్తరాలతో నిన్ను కోర్టుకు లాగగలను బలవంతపు పెళ్ళి చేసుకోగలను నిన్ను రాచి రంపాన పెట్టగలను కాని నేనాపని చెయ్యదలచుకోలేదు కారణాలు నువ్వను కుంటున్నవి కావు నువ్వు నన్ను పెళ్ళాడను అని అననక్కర్లేదు గడ్డిపరక కంటే హేయమైన నీలాంటి గుణహీనుడిని యిప్పుడు పవిత్ర బారత నారిని కాక పోయినా నేనే పెళ్ళాడను! ఐ కెం టూ హెన్సు పార్



యూ  అని

ఆనాటి సుజాత ఉత్తరం తనెప్పుడు సాక్ష్యం దొరికేలా అమ్మాయిలకి ఉత్తరాలు వ్రాయకూడదని బోధపరచినా తన అహాన్ని గాయపరచింది పచ్చ తోరణం లాంటి తన ప్రేమ మందిరాల ద్వారాలకి ఎండి పోయిన మామిడాకు ల్లాంటి ఎండు జ్ఞాపకాలని వ్రేలాడదీసి పాత ప్రణయాల హార్మోనిక్స్‌లో సెవెంత్ హార్మోనిక్ మ్రోగించి ఎందరో మరచి పోలేని మరువ లేని తనను– తన లీలలని వాడి పోయిన జాజి చెండులా కిటికీలోంచి అవతలికి విసరేసి నీ జ్ఞాపకం నల్లబల్ల మీది తెల్ల సుద్దగీత– దాన్ని అవలీలగా చెరపి వెయ్యగలను అన్న సుజాత ఈ నాడు చస్తూ తన పేరు కలవరించిందంటే తన అహం పేషెంటు రోగంలా పెట్రేగిపోయి డాక్టర్ల డబ్బులా విస్మృతి జెంది దేశ దౌర్భాగ్యంలా వ్యాపించక ఏం చెయ్య గలదు? అందమైన అమ్మాయి అభ్యంగన స్నానం చేసి వేసుకొన్న కృష్ణ సర్పంలాంటి వాలు జడ నల్లని నిగనిగల తన అహానికి అందమైన రోజా ఈ సుజాత పలవరింత!

అయినా
స్వేత్‌కంటని పల్స్‌లా
పెదాలకంటని నవ్వులా
నాలుకకంటని రుచిలా–
ఒక బావం!

అందమైన అహంకారపు శిఖరాగ్రాన పొడిమైన తడ మంచు గుండెల్లో వెన్నెల్లో మెరిసే వెదురు

## "కాటుక వెన్నెల"

బొంగు చివర్లో పక్కన నవ్వే పతాకపు తెల్ల తనంలో – ఏమిటది?

ఏటి!

షియర్ ఏటి– అనే బ్లడి బ్లాక్ ఫీలింగ్!

సుజాత చెరపి వెయ్యలేని సుద్దముక్క గీత పొడవై వెడల్పయి రంగుల టీవీ స్క్రీన్ లా విస్తరించి నుంచుంటే అందులో కాల్చి పారేసిన చిచ్చు బుడ్డి లాంటి కళ్లతో భీతికి బుగులుకు ప్రతినిధిగా కన్ఫ్యూషన్‌కి కేంద్రానిగా క్రిందపడి బ్రద్దలైన ఫ్లవర్ వేజ్ లాంటి మొహంతో నిలబడ్డ సుజాత భర్త మొహం క్లోజప్‌లో గోచరిస్తోంది!

కాలం కర్కశంగా నమిలి పిప్పి చేసిన
ఆ బెండు మనిషి ప్రక్కగా
ఆ మసక నీడ కిరు ప్రక్కలా
మరో రెండు అసంపూర్తి మసక నీడలు!
ఏది వక్రించి
ఆమె మారణ ఛాయలు
కబందుని హస్తాల్లా అతన్ని కౌగలించు కున్న రోజా

అనాథుల కాల వాల మైన ఈ దేశంలో
అడిషన్‌గా జత చేరే అభ్బాయిలు!
వీళ్ళు

తన అహపు అందమైన మెడలో
రోజా ముళ్ళ దండలు
ఆ సర్ప నాట్యంలో
కదిలే పడగ నీడలు!

లాభం లేదు తనీ భావన భరించ లేదు ఇది పోవాలి తన అహం స్వచ్ఛంగా నిలవాలి అతనికి – ఆ పూర్ క్రీచర్ సుజాత భర్తకి తన చేతనైన రీతిలో సాయం చేయాలి!

ఒక నిశ్చయానికి వచ్చి తిరిగి వచ్చిన రాధాకృష్ణకు క్యాజువాలిటి కంగారుగా తోచింది అదే క్యాజువాలిటి ఎస్ ఐ కి హెడ్ కానిస్టేబిల్‌కి తమ జేబులు నిండుతాయన్న ఆశ కలిగిస్తూ సుజాత భర్తపై ఒక్క మారుగా విషాదాన్ని కుమ్మరిస్తోంది! అతన్ని ఓదారుస్తున్న నర్సు భాగ్యమ్మ రాధాకృష్ణని చూసి లేచి నిలబడింది

డాక్టర్! ఆమె చనిపోయింది అంది

రాధాకృష్ణ సుజాత భర్త వేపోసారి దృష్టి సారించాడు పసిపిల్లలని పరికించాడు

ఆమె చనిపోవటమే మంచిదేమో అన్నాడు


ఏం మంచిది? స్టేటు మెంటు యివ్వలేక పోయింది ఎస్ ఐ హెడ్‌కానిస్టేబిలు గొడవ చేస్తున్నారు పోస్టు మార్టంకి పంపాలట! ఆత్మ హత్య అంటున్నారు కేసు పెడతారట! దొంగ నచ్చి నోళ్లు మెటికలు విరిచింది భాగ్యమ్మ

సుజాతకి ఆత్మహత్య చేసుకొనే అవసరం లేదు డాక్టరు గారూ, అన్నాడు సుజాత భర్త దిగులుగా

రాధాకృష్ణ ముందుకు నడిచాడు అతని భుజంపై చెయ్యి వేసి దిగులు పడకండి అంతా సహజంగా



రజతోత్సవ సంవత్సర సందర్భంగా ఎల్లన్
వుత్పత్తులు తగ్గింపు ధరలలో అమ్మబడుతున్నాయి.

ఎల్లన్ వెట్‌గ్రైండర్
25 సంవత్సరము అనుభవంతో
విదేశ టేపర్ రోలర్ బేరింగులు స్టెయిన్‌లెస్ స్టీల్ డ్రమ్ములు మరియు అరిగిపోని ధృఢత్వమునకు పరిశోధనచేయబడ్డ రుబ్బుడు పత్రములు అమర్చబడి భారతదేశంలో తయారుచేయబడే ఒకే ఒక గ్రైండర్ ఎల్లన్ గ్రైండర్






ఎల్లన్ మోనోబ్లాక్
25 సంవత్సరాల అనుభవముతో విదేశ పంపుసెట్ల చలన శక్తిని అధిగమించుతోందని ప్రశంసలను స్వర్ణ మరియు వజ్ర పతకములను గెలుపొంది ఐ.ఎస్.ఐ ముద్రతో తయారుచేయబడే ఎల్లన్ సేద్యపు పంపుసెట్లు సబ్‌మెర్సిబుల్ జెట్ గృహోపయోగి మోనోబ్లాక్ రకాలు



బ్రాంచీలు
12-3-38 పీనా మోహమ్మద్ స్ట్రీట్ తారాపేట విజయవాడ-520 001 ఫోన్ 65077
7-3-177 ఘాస్‌మండి రోడ్ సికింద్రాబాద్–500 003 ఫోన్ 75967
18-6-15 డాక్టర్ పతి రోడ్ బస్సు స్టాండు ప్రక్కన చిత్తూరు–517001 ఫోన్ 2295

గ్రైండర్లకు అంగీకారంపొందిన వ్యాపారులు
● మెసర్స్ కుమార్ మెషినరీ సేల్స్ తారాపేట ● మెసర్స్ శ్రీ కాయినాథ్ ఎంటర్ ప్రైసెస్ విజయవాడ ● మెసర్స్ హోం నీడ్స్ మెయిన్‌రోడ్డు పాలకొల్లు ● మెసర్స్ మధవి ఎంటర్‌ప్రైసెస్ ట్రంకురోడ్డు గుంటూరు ● మెసర్స్ మహావీర్స్ రాష్ట్రపతి రోడ్డు సికిందరాబాదు ● మెసర్స్ క్వాన్ ఏజెన్సీస్ రాష్ట్రపతి రోడ్డు సికిందరాబాదు ● మెసర్స్ జైన్ రాష్ట్రపతి రోడ్డు సికిందరాబాదు ● మెసర్స్ హైదరాబాదు రేడియో హౌం, హైదరాబాదు

జరుగుతుంది అని బాగ్యమ్మ కేసి తిరిగి ఆ హెడ్ కానిస్టేబిల్‌ని యిలా పిలు అన్నాడు

మరో రెండు క్షణాల్లో రాదాకృష్ణ ముందు చిరునవ్వు చిందించే హెడ్ హాజరయ్యాడు అతని రెండు జేబుల కాకిరంగు చొక్కా మధ్యలో రాదాకృష్ణ చూపుడు వ్రేలు ఆనింది

చూడు హెడ్డూ– వీళ్ళు మనకి కావలసిన వాళ్ళు

ఎస్– సార్

అర్థమైందా?

ఎస్ సార్

మన మామూళ్ళు మరో కేసులో!

ఎస్ ఐ గారికో ముక్క చెప్పండి

నేను చెప్పాల్సిన అవసరం లేదు నువ్వు చెప్పు మాతో మీకు చాల అవసరాలుంటాయన్న సంగతి మర్చి పోకండి పంచనామా పెట్టించి అయిదింటి కల్లా శవాన్ని ఆయనకి వప్ప జెప్పండి

మరో అర గంటలో మార్చురీ వరండా జీవ కళతో ఉట్టి పడింది వేలిముద్రల ఎమ్ ఏ ఏ వీది చివరి స్పిరిట్ అమ్మే సీతారాం మందుల మంగపతి బ్రోకర్ బొలారాం దారిన పోయే దానయ్య ఆశీనులయ్యారు కాఫీలు సేవించారు సిగరెట్లు కాల్చారు చెప్పింది విన్నారు తోచింది అన్నారు మరో మారు కాపీ సేవించారు

పంచనామా అయిందనిపించారు సుజాత ప్రమాదవశాత్తు చని పోయిందన్నారు శవాన్ని బర్తకు అందింప జేశారు

ఆ సాయంత్రం– ఆరున్నర దాటు తున్న వేళ

ఎందరో చేరే చోటికి

అందరూ చేరు కునే చోటికి

సుజాత చేరుకుంది

శ్మశానంలో దూరంగా నిలబడి చూస్తున్నాడు రాదాకృష్ణ! చితికి దగ్గర్లో సుజాత బర్త ఆమె పిల్లలూ! జాజ్వల్య మానంగా వెలిగి పోతున్నాయి జ్వాలలు!

పొగలు!– నల్లటి– తెల్లటి పొగలు!

విచిత్ర మైన వాసన!

సూది పొడుపుల చలిగాలి!

నిర్వేదం

అంతా మాయ? మిధ్య!

వెను దిరిగాడు రాదాకృష్ణ!

* * * *

పది రోజుల అనంతరం

మళ్ళీ హాస్పిటల్ కాంపస్‌లో

మిసిమి బంగారు ప్రాగ్దిశ ముసుగులందు ఉదయలక్ష్మి మేల్కాంచే వేళ హృదయలక్ష్మి లేడీస్ **హౌస సర్జన్ క్వార్టర్సు నుంచి బయట పడని వేళ, ఆమెకోసం వెయిట్** చేస్తున్న రాదాకృష్ణ మూడో సారి విసుక్కుంటుండగా కమలాకరం వచ్చి ఉత్తర మొకటి అందించి వెళ్ళిపోయాడు చిరాగ్గా చూడ సాగాడా ఉత్తరాన్ని రాదాకృష్ణ!

సి యం వో గారికి సుజాత పోయిన విచారంలో మీరు చేసిన సహాయానికి కృతజ్ఞత కూడ చెప్పుకో లేక పోయాను నన్ను క్షమించండి మీ మేలు

# ఈ వేమన పద్యాలు




స్త్రీల ముఖము జూచి చిత్తంబు నిలకడ
చేయలేక నరుడు చెడుట గాదె
యేటికట్ట మ్రాను దెందాక నిలుచురా
విశ్వదాభిరామ వినురవేమ

మళ్ళీ షాక్ కొట్టింది రాదాకృష్ణకు! అతని అహం ఐస్ ముక్కలా కరగి పోసాగింది!

ఉత్తరంలోని సుజాత బర్త సంతకంలోని కృష్ణా రావు అన్న పదంలోని కృష్ణ శబ్దం, అతన్ని కృష్ణ సర్పంలా కాటు వేసింది

అవుతే కృష్ణా అన్న సుజాత పలవరింతల్లోని మూర్తి తను కాదా?– ఆమె బర్తేనా?

అలోచిస్తే తన పేరే సుజాత పలవరించిందన్న బావం సైతం యిప్పుడెందుకో అసందర్భంగా కనబడుతోంది!నర్సు బాగ్యమ్మ మాటలు గుర్తుకు వచ్చాయి

ఐ కేర్ టూ పెన్సు పార్ యూ అన్న సుజాత మాట అప్పటికి యిప్పటికి నిజమేనా?

రాదాకృష్ణ చేతిలోని కార్డు ముక్క నలిగి పోయింది విసిరి కొట్టబడింది పిల్ల తెమ్మెర ఒకటి వచ్చి దాన్ని దూరంగా లాక్కు పోయింది

నో –నో! రాదాకృష్ణ సినిక్ కాదు!

తెలుగు సినిమా హీరోలా రోదించ లేదు

కనీసం విలన్లా ఆఖరుకి పరివర్తన చెంద లేదు!

అదిగో– హృదయలక్ష్మి!– ఆకు పచ్చని టెర్లిన్ చీరలో అదేరంగు లోనెక్ జాకెట్‌తో వీపు పై విరగ బోసుకున్న జుత్తుతో హంస నడకలతో వయ్యారంగా నడచి వస్తోంది

దగ్గరగా వచ్చింది

ఓ కే అంది రాదాకృష్ణని చూసి

ఆమె అందాన్ని నఖ శిఖ పర్యంతం పరిశీలిస్తూ ఓ కే అన్నాడు రాదాకృష్ణ చెట్టాపట్టాలు వేసుకుని ఇద్దరూ క్యాంటిన్ కేసి దారి తీశారు □